ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

మంగళవారం 24 సెప్టెంబరు 2024

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
సీడీపీవో వీరలక్ష్మి
8లో..

ముగ్గురు దొంగల అరెస్ట్
200 గ్రాముల గంజాయి స్వాధీనం
7లో..

సర్దుబాటు..సందిగ్ధం..



- ఉపాధ్యాయుల రేషనలైజేషన్‌కు సర్కారు ఉత్తర్వులు
- 60 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్ల కేటాయింపు
- వివరాలు సేకరిస్తున్న విద్యా శాఖ అధికారులు
- మండి పడుతున్న ఉపాధ్యాయ సంఘాలు
- పనిభారం పెరుగుతుందని ఆగ్రహం
- ఉత్తర్వులు సవరించాలని డిమాండ్

జగిత్యాల, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో సందిగ్ధం నెల కొంది. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన జీవో ప్రకా రం టీచర్లను సర్దుబాటు చేస్తే ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం 60మంది విద్యార్థులకు ఇద్దర్లు టీచర్లు సరిపో తారు. అంతమందికి ఇద్దరు ఎలా సరిపోతారని ఉపాధ్యా యులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బదిలీ కానీ చాలామంది ఎస్‌జీటీలు ఈ ఉత్తర్వులపై మండిపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడి లేదా తరగ తికి ఒక ఉపాధ్యాయుడిని నియమించేలా ఉత్తర్వులు సవరించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గల ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రెండు వేలకు పైగా ఎస్‌జీటీలు పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో చాలా మందికి బదిలీ అయినప్పటికీ కనీసం పాతిక శాతం కూడా రిలీవ్ కాని పరిస్థితి నెలకొంది. దీంతో రాష్ట్ర విద్యాశాఖ రేషనలైజేషన్ నిబంధనలను సవరిస్తూ జీవో నంబరు 25ను ఇటీవల విడు దల చేసింది. దీని ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో పదిమంది విద్యార్థులు ఉంటే ఒకఉపాధ్యాయుడు ఉండాలి. 11 నుంచి 60మంది విద్యా ర్థులుంటే ఇద్దరు టీచర్లు ఉండాలి. ఆ తరువాత ప్రతి 30మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలల్లో సగటున 40 నుంచి 60 మధ్య విద్యార్థులు న్నారు. ఆయా పాఠశాలల్లో ఇద్దరికంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉంటే వేరు చోటుకు సర్దుబాటు కావాల్సి ఉంటుంది. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో విద్యావ్యవస్థ కుంటు పడుతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో నాలుగు సబ్జెక్టులు ఇద్దరు బోధించడం కష్టతరంగా మారుతుందని వాపోతున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు తొమ్మిది సబ్జెకుల చొప్పున బోధించాల్సి ఉంటుందని, ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు.

బోధనేతర భాధ్యతల భారం...

మధ్యాహ్న భోజనం రికార్డుల నిర్వహణ ప్రధానో పాధ్యాయుల సమావే శాలు, కాంప్లెక్స్ సమావే శాలు హాజరు కావాల్సి ఉంటుందంటున్నారు. వీటి కి తోడు యాప్‌లో విద్యార్థుల హాజరు నమోదు ప్రక్రియ చేయాల్సి ఉం టుందని, ఇంత పెద్ద మొత్తంలో ఒత్తిడి ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు బోధనపై దృష్టి పెట్టడం కష్టమని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.

పునరాలోచించాలి...

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో సైతం తరగతికి ఒక ఉపా ధ్యాయుడిని నియమిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి పోటీ పడుతున్నాయి. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒకరిద్దరితో నెట్టుకొస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో విద్యార్థులకు బోధన సక్రమంగా జరగడం లేదన్న ఆ రోపణలున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీ తరగతికి లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని ఉపాధ్యాయులు గతంలో అధికారులకు వినతిపత్రాలను అందించారు. ఈ విన తులను పక్కన బెట్టి ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ హేతుబద్దీకరణ ఉత్తర్వులు జారీచేసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ జీవోతో ప్రాథమిక పాఠశాలల ఉనికి మరింత ప్రశ్నార్థకంగా మారుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఉత్తర్వులను సవరించి తరగతికి ఒక టీచరును, ప్రాథమిక పాఠశాలకు ఒకపీ ఎస్ హెచ్‌ఎంను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేలా...



రాష్ట్ర విద్యాశాఖ రెండు రోజుల క్రితం విడుదల చేసిన జీవో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విదంగా ఉంది. ప్రభుత్వం సదరు ఉత్తర్వు లను వెంటనే సవరించాలి. 10 మంది విద్యార్థులకు ఒక ఎస్‌జీటీని కేటా యించాలి. ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలి.

- తులసి ఆగమయ్య, టీఎస్ యూటీఎఫ్ నాయకులు

ఉత్తర్వులను సవరించాలి..



అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ నిలుపదల చేయాలి. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విదంగా చర్యలు తీసుకోవాలి. ఇటీవల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే సవరించాలి. ప్రాథమిక పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా ఉన్న జీవోను జారీ చేయడం బాధకరము.

- బోయినిపల్లి ఆనంద్ రావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

రేషనలైజేషన్ జీవో నిబంధనలను మార్చాలి



తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్శించాల్సి ఉండగా, అశాస్త్రీయమైన జీవో నంబరు 25 అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయిం చడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా, 60మంది విద్యార్థులకు సైతం ఇద్దరు ఉపాధ్యాయులుండాలని పేర్కొనడం అసంబద్ధమైన నిర్ణయం.

- నునావత్ రాజు, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు

ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ సత్యప్రసాద్



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 23: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్య లను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ప్రజ లు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రజావాణిలో తమ సమస్యలను విన్నవిస్తారని, కాబట్టి వారి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన వారిని శిక్షించాలి

పాదయాత్ర ద్వారా అంజన్నకు నివేదించిన భక్తులు



కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 23: తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీచేసి, అపవిత్రం చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని భక్తులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తమ ఇష్టమైన దైవమైన కొండగట్టు దేవాలయానికి జగిత్యాల నుంచి పాదయాత్ర చేసి, అంజన్నకు తమ ఆవేదనను వినిపించారు. ఈ పాదయాత్ర కార్యక్రమ ప్రారంభానికి బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి హాజరై, భక్తులతో యాత్రను ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డితో పాటు భక్తులు మాట్లాడుతూ తిరుమల ల డ్డూ అపవిత్రం కావడానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. పాదయాత్రకు ముందు పట్టణంలోని స్థానిక మార్కెట్‌లో వేం కటేశ్వర ఆలయం నుంచి కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తున్న మానాల నటరాజ్, నట్ట సతీష్, అడ్లగట్ల పరంధం, సాయి తదితరులకు రవీందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. స్వామి వారి లడ్డూనూ మనం తినడమే కాకుండా, ఇ తరులకు కూడా పంచి నందులకు గానూ సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్క రూ ప్రాయశ్చిత్తం చేసు కోవడానికి కొండగట్టు అంజన్న దేవస్థానం వరకు పా దయాత్ర నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్స న్ జీఆర్ దేశాయ్, ఏసీఎస్ రాజు, మానాల కిషన్, ఆన్‌కార్ సుధాకర్, ఠాకూర్ కిషోర్ సింగ్, బడే శంకర్, మల్లేశం, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, సెప్టెంబరు 23: గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో లెక్చరర్ పోస్టుల కోసం గంటల ప్రాతిపదికన పని చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుంకరి రవి తెలిపారు. పీజీటీ ఫిజిక్స్ 1, పీజీటీ తెలుగు 1, పీజీటీ హిందీ 1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. పీజీటీ అభ్య ర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లో పీజీ, బీఎడ్ పాసై ఉండాలని, టీజీటీ అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లో బీఏ, టెట్ పాసై ఉండాలని తెలిపారు. ఈ నెల 25 వర కు దరఖాస్తులను సమర్పించాలని, ఇంటర్వ్యూ, డెమో ఈ నెల 26న ఉంటుందన్నారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

బల్దియా ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 23: గర్భిణులు, బాలింతలు పోషక విలు వలున్న ఆహారం తీసుకోవాలని జగిత్యాల బల్దియా ఛైర్‌పర్సన్ అడువాల జ్యో తి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక 12వ వార్డు ఉప్పరిపేట్ అం గన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. తల్లి, బిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యత ఇ వ్వాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వార్డు కౌన్సి లర్ నక్క జీవన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

● జగిత్యాల మున్సిపల్ కార్యాలయ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు నూ తన యూనియన్ ఏర్పాటు చేసుకోగా ఆ యూనియన్ పోస్టర్‌ను బల్దియా ఛై ర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ వాహన డ్రైవర్లు యూనియన్ ఏర్పా టు చేసుకోవడం అభినందనీయం అన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. చెత్త సేకరణ, తరలింపులో డ్రైవర్ల పాత్ర కీలకం అని, పట్టణ పారిశుధ్యం మెరుగుపర్చేం దుకు మరింతగా సేవలు అందించాలని కోరారు.

నామినేటెడ్ పదవుల భర్తీలో కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాలి

జగిత్యాల, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పదవుల భర్తీలో కార్యకర్తలు, క్యాడర్‌కు ప్రాధాన్యతనివ్వాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారా ల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి జగిత్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు, న్యాయవాది గుంటి జగదీశ్వర్ వినతిపత్రం సమర్పించారు. సోమవారం హైద్రాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీకి కలిసి సమస్యను విన్నవించారు. ప్రభుత్వం చేపట్టబోయే నామినేటెడ్ పదవుల భర్తీ సందర్భంగా ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన కార్యకర్త లకు, క్యాడర్‌కు ప్రాధాన్యతనిచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలపై ఒక నివేదికను అందజేశారు. ఇందుకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సానుకూలంగా స్పందించినట్లు గుంటి జగదీశ్వర్ తెలి పారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'డబుల్' కాలనీ పనులను వేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని నూ కపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో జరుగుతున్న మౌలిక వస తుల కల్పన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలె క్టర్ సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, బ్యాలెన్స్ పనులకు అవసర మైన ప్రతిపాదనలు అందించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కా లనీ వద్ద కోట్లతో జరుగుతున్న మురికి కాలువ, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు అభివృద్ధి పనులను సాధ్యమైనంత తొందరగా పూర్తి చే యాలన్నారు. అదేవిధంగా ఇటీవల లబ్ధిదారుల ఎంపికకు మీ సేవ ద్వారా వచ్చిన 915 దరఖాస్తులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా అధికారులచే అర్హత, అనర్హత దరఖాస్తులను పరిశీలించి, క్షేత్ర పరిశీలన కొరకు అధికార బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కా ర్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈలు రహమన్, శేఖర్ రెడ్డి, డిప్యూ టీ ఈఈ రాజేశ్వర్, జలంధర్, గంగారాం, మున్సిపల్ కమిషనర్ సమ్మ య్య, తహసీల్దార్లు రామ్మోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసుపత్రుల పరిశీలనకు వెళ్తే అరెస్టులా..?

ప్రభుత్వ వైఖరి జుగుప్సాకరం
జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 23 :తెలంగాణలో గాంధీ సహా దవా ఖానాల పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు సిద్ధమైన బీఆర్‌ఎస్ నిజని ర్ధారణ కమిటీ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగించి హౌస్ అరెస్ట్ చేయడం దురదృష్టకరమని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. సోమవారం ఆమె పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థ దిగజారిందని, దీనిపై నిజనిర్ధారణకు బీఆర్‌ఎస్‌పార్టీ అధిష్టానం దవాఖానాల పరిస్థితిపై అధ్యయనానికి మాజీడిప్యూటీ సీఎం రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్లసంజయ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. నిజనిర్ధారణకు వెళ్లిన కమిటీసభ్యులను అడ్డుకోవడమంటే వాస్తవాలను దాచిపెట్టడమేనని అ న్నారు. ఎలాంటి దాపరికం లేకపోతే ప్రభుత్వం త్రిసభ్యకమిటీ దర్యాప్తున కు సహకరించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే అరెస్టును ఖండించిన బీఆర్‌ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి(ఇబ్రహీంపట్నం): వైద్యఆరోగ్య పరిస్థితులపై అధ్యయనం చే యడానికి గాంధీ అసుపత్రికి బయలుదేరిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హైదారాబాద్‌లో సోమవారం పోలీస్‌లు హౌజ్ అరెస్ట్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసుపత్రుల జరుగుతున్న మరణాల విష యంలో అధ్యయనం చేయడానికి త్రిసభ్య కమిటీని నియమించింది. కాగ త్రిసభ్య కమిటీలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఉండగా పోలీస్‌లు ఆయ నను ముందస్తుగా అరెస్ట్ చేశారు.



మెట్‌పల్లి మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

● ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌ను అరెస్ట్ చేయడం పట్ల బీఆర్‌ఎస్ శ్రే ణులు ఖండించాయి. బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మె ల్యే సంజయ్‌ను, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను, మాజీ ఉప ముఖ్య మంత్రి రాజయ్యను అసుపత్రులలో అధ్యయనానికి వెళ్తే అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకు లు మారు సాయిరెడ్డి, ప్రవీణ్, జావిద్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రి సందర్శనకు వె లుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ని హౌజ్ అరెస్టు చేయడం ప్ర భుత్వానిది హేయమైన చర్యని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఆరోపిం చారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో జిల్లా స ర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ కమి టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చీటి వెంకటరావు, మాజీ సర్పంచ్‌లు భాస్కర్ రెడ్డి, వనతడుపల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ బండి భూమయ్య స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గాంధీ అసుపత్రిలో సుమా రు 40 మంది శిశువులు మరణాలను జరిగితే బీఆర్‌ఎస్ డాక్టర్ల బృందం సందర్శించడానికి వెలితే రాష్ట్ర ప్రభుత్వం వారిని అక్రమ అరెస్టు చేసి నిర్బ ధించిందన్నారు.

అక్కడ ఎలాంటి మరణాలు జరకుంటే ఎందుకు అడ్డు కుందో ప్రజల కు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ స మావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు సందయ్య, ముత్తయ్య, ఎండి అన్వర్, రహీం పాషా, గోపాల్, అనంత స్వామి, నగేష్, ఖయ్యుం, సుధాకర్, నారా యణ రెడ్డి, ప్రభులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 23 : ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపడుతు న్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జి ల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మం ది ఆర్జి దారులతో నేరుగా మాట్లాడి వారి సమ స్య లను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసు కుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించా రు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పో లీస్ శాఖ మరింత చేరువ చేసే దిశగా అధికా రులు పనిచేయాలన్నారు. ప్రజా సమస్యలను పరి ష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని వివరించారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

మరమ్మతులు కరువు

● ఫ్లోరింగ్ కుంగి.. గుంతలు పడ్డ స్త్రీశక్తి, ఉపాధిహామీ భవనం
● మరమ్మతులు చేయాలని మహిళల వినతి


ఉపాధిహామీ భవనంలో కుంగిన ఫ్లోరింగ్


స్త్రీశక్తి భవనంలో లేచిన బండలు


సైదాపూర్ స్త్రీశక్తి, ఉపాధిహామీ భవనం

సైదాపూర్, సెప్టెంబరు 18: సైదాపూర్ మండల కేంద్రంలో ఐకేపీ సిబ్బందికి, ఉపాధిహామీ సిబ్బందికి కలిపి ఒకే చోట 2011వ సంవత్సరంలో భవనం నిర్మించారు. 2016 నవంబరు 26న అప్పటి రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించి బిల్డింగ్‌ను ఉపాధిహామీ, ఐకేపీ అధికారులకు అప్పగించారు. కానీ ఆ భవనం సంవత్సరం గడువక ముందే ఫ్లోరింగ్ కుంగి బండలు లేచి గుంతలు ఏర్పడ్డాయి. గోడలు పగుళ్లు చూపాయి. పాములు తేళ్లు స్వైర విహారం చేస్తున్నాయి. అయినప్పటికి అప్పటి నుంచి ఆ బిల్డింగ్‌లోనే విధులు నిర్వహిస్తున్నారు అధికారులు. మరమ్మతులు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక మహిళలు ప్రతి రోజు వచ్చే స్త్రీ శక్తి భవణం వద్ద సరైన మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందిపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులు, స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి స్త్రీశక్తి, ఉపాధిహామీ బిల్డింగ్ ఫ్లోరింగ్ మరమ్మతులు చేయాలని మహిళలు, ఉపాధిహామి, ఐకేపీ సిబ్బంది కోరుతున్నారు.

పేదరిక నిర్మూళన సంస్థ ద్వారా మహిళలకు, ఉపాధిహామీ ద్వారా వారి సిబ్బందికి నిత్యం ఏదో ఒక సమావేశం జరుగుతూనే ఉంటుంది. ఈ భవణాలు ఎప్పుడు రద్దీగా కనిపిస్తాయి. అలాంటి భవణాల్లో ఫ్లోరింగ్ గుంగడంతో, బండలు లేవడంతో మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

● విష పురుగులు స్వైర విహారం

స్త్రీశక్తి, ఉపాధిహామీ రెండు భవణాల్లో ఫ్లోరింగ్ కుంగడం, గోడలు పగలడంతో పాములు, తేళ్ల వంటి విషపురుగులు స్వైర విహారం చేస్తున్నాయి. ఒక రోజు ఏపీఎం టేబుల్ డ్రాలో పాము దూరింది. అటెండర్ టేబులు తూడిచేందుకు వెళ్లగా పాము బయటకు వచ్చిందని, దాంతో అటెండర్ బయపడి పరుగెత్తడంతో కింద పడిపోగా దెబ్బతగిలిందని సిబ్బంది తెలిపారు. అంతే గాక ఇంకొక రోజు దర్వాజపై పాము పడుకోవడంతో మహిళలు పామును చూసి పరుగులు తీశారని, వెంటనే కొందరు సిబ్బంది పామును చంపి వేశారని తెలిపారు. ఇంకో రోజు నీటి సంపులో పడి పాము చనిపోయిందన్నారు. ఈ కార్యాలయాలకు రావాలంటే భయం వేస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● మరమ్మతులు కరువు

లక్షలు వెచ్చించి భవణాలు నిర్మించారు కానీ మరమ్మతు చేయడానికి వెనుకాడుతున్నారని, చర్యలు తీసుకోవడం లేదని మహిళా సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టించుకోవాలని కోరుతున్నారు.

ఇక్కడకు రావాలంటే భయమేస్తుంది
- సమ్ము రజిత, సంతోషిమాత మండల సమైక్య అధ్యక్షురాలు, సైదాపూర్



స్త్రీ శక్తి భవనం ఫ్లోరింగ్ కుంగిపోవడం, ఫ్లోరింగ్ బండలు లేవడం, గోడలు పగుళ్లతో ఇక్కడికి రావాలంటేనే భయం వేస్తోంది. అంతేగాక పాములు, తేళ్లు తిరుగుతున్నాయి. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. వెంటనే ఫ్లోరింగ్ మరమ్మతుతో పాటు మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించాలి.

చెయ్యి విరగడంతో ఇబ్బంది పడుతున్నా
- వెంకటేష్, అటెండర్, ఐకేపీ సైదాపూర్



మాది పేద కుటుంబం. ఐకేపీలో అటెండర్‌గా పని చేస్తున్నా. చాలా సార్లు బండలు తట్టుకొని కింద పడ్డాను. చిన్న చిన్న దెబ్బలతో సర్దుకపోయాను. ఏపీఎం రూం వద్ద బండ తట్టుకొని పడడంతో చెయ్యి విరిగింది. విరిగిన చెయ్యితో ఇబ్బందిగా ఉంది. ఏ పని చేసుకోలేక పోతున్నా.

గీతకార్మికుడికి తీవ్రగాయాలు

ఎలిగేడు, సెప్టెంబరు 23: మండలంలోని ముప్పిరితోట గ్రామానికి చెందిన రంగు కొంరయ్య(51)అనే గీతకార్మికుడు సోమవారం సాయంత్రం తాటిచెట్టు పైనుంచి మోకు జారీ గాయాలపాలయ్యాడు. వృత్తిరీత్యా తాటికళ్లు తీయడానికి కొంరయ్య చెట్టుపైకి వెళ్లాడు. దిగే క్రమంలో మోకుజారి కిందపడ్డాడు. దీనితో అతనికి కాలు, వెన్నుముకకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబసభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుప్రతికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మహిళ అదృశ్యం

జ్యోతినగర్, సెప్టెంబర్ 23: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీకి చెందిన శ్యామల(35) అనే మహిళ కనిపించడం లేదు. కొన్ని నెలలుగా భర్త సంతోష్‌తో దూరంగా ఉంటున్న శ్యామల పీకే రామయ్య కాలనీలో ఉంటుంది. ఈ క్రమంలో భార్య శ్యామల వద్దకు భర్త సంతోష్ వచ్చి గొడవ చేశాడు. ఆ తర్వాత ఇంట్లో నుంచి వెళ్లిపోయిన శ్యామల ఇంటికి తిరిగి రాలేదు. శ్యామల తండ్రి రాజకొమరయ్య తన కూతురు కనిపించడం లేదని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు.

తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

చొప్పదండి, సెప్టెంబరు 23: చొప్పదండి పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమికి తప్పుడు నివేదికలను ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌లు సుధాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్‌కు ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఫిర్యాదు చేశారు. బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందని డీఈ, ఈఈలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదదని ఆయన పేర్కొన్నారు. అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తప్పులు చేసే అధికారులపై చర్యలు చేపట్టి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని వారు పేర్కొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్రం

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 23: దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతోందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీవుల్లా ఖాద్రి అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోదీ పదేళ్ల క్రితం అధికారంలోకి రాక ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందన్నారు. దేశంలో 16శాతం నిరుద్యోగం ఉన్నదని, చదువుకు తగ్గట్టు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అక్టోబరు 27, 28తేదీల్లో గోదావరిఖనిలో నిర్వహించే ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు లింగం రవి, పంజాల శ్రీనివాస్, మానస్‌కుమార్, మార్కపురి సూర్య, కనకరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ వలీవుల్లా ఖాద్రి

మందుబాబులకు జరిమానా


కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు

వేములవాడ, సెప్టెంబర్ 23 : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 71 మందికి వేములవాడ న్యాయస్థానం జరిమానా విధించినట్లు వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.రాజు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా పట్టుబడిన 71 మందిని న్యాయమూర్తి జ్యోతిర్మయి ఎదుట ప్రవేశపెట్టామని, వీరిలో ఇద్దరికి రూ. 3500 రూపాయల చొప్పున, 20 మందికి 2500 రూపాయల చొప్పున, మిగతా జరిమానా 51 మందికి 1500 రూపాయల చొప్పున జరిమానా విధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారికి పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.

ఒకరిపై కేసు నమోదు

చందుర్తి, సెప్టెంబర్ 23: చందుర్తి మండల కేంద్రంకు చెందిన ఓ యువకుడిని దూషించిన సంఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై బాబు సోమవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మర్రి రమేష్ అనే యువకుడు ఇంటి నిర్మాణం కోసం తీసుకు వచ్చిన ఇసుకతో పాటు ఇతర సామగ్రి ఆరుబయట నిల్వ చేశాడు.

ఈ క్రమంలో శనివారం రాత్రి పోతరాజు రవి అనే వ్యక్తి ఇసుక తొలగించాలని రమేష్‌ను దూషిస్తూ పాటు గొడ్డలి పట్టుకొని వెళ్లగా రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాబు తెలిపారు.

గురుకుల సమస్యలు పరిష్కరించాలి

తిమ్మాపూర్, సెప్టెంబరు 23: గురుకుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను జిల్లా యూటీఎఫ్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరిధిలోని 700లకు పైగా గురుకులాలు అద్దె భవనాలలో అరకొర సౌకర్యాలతో కొనసాగుతున్నాయని అన్నారు. అశాస్త్రీయమైన పాఠశాల పనివేళలు సవరించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. గురుకుల ఉపాధ్యాయుల విద్యార్థుల ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో టీఎస్ యుటీఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆశలవారీగా అందోళన కార్యక్రమాలు చేపడుతామని దీనిలో భాగంగా ఈనెల 28న హైదారాబాద్‌లో గురుకుల ఉపాధ్యాయులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు ముల్కల కుమార్, సెక్రటరీ జావీద్, నాయకులు భూపేందర్ కౌర్, తిరుపతి, స్వామి, శ్రీనివాస్, రత్నాకర్ పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

వీణవంక, సెప్టెంబర్ 23: మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన జున్నుతుల మనోహర్‌రెడ్డి 2003లో టాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపి బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న జున్నుతుల రాజేశ్వర్‌రెడ్డి(9) అనే బాలుడికి గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా జున్నతుల శ్రీనివాస్‌రెడ్డి, జున్నుతుల రాజేశ్వరమ్మ, చదువు శ్రీనివాస్‌రెడ్డి, చదువు వీరారెడ్డిలకు గాయాలయ్యాయి. మృతుడి తండ్రి శంకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నేరస్తుడిని కోర్టులో ప్రవేశపెట్టగా హుజూరాబాద్ మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ జున్నుతుల మనోహర్‌రెడ్డికి 19 నెలల జైలు శిక్షతో పాటు 6,500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కోర్టు హెడ్ కానిస్టేబుల్ పంతంగి శ్రీనివాస్,ఎస్ఐ తోట తిరుపతి, జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్‌లను ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ ఇండస్ట్రియల్ విద్యుత్ లైన్ నిలిపివేయాలి

శంకరపట్నం, సెప్టెంబరు 23: ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ ఇండస్ట్రియల్ విద్యుత్ లైన్ నిలిపివేయాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ హనుమకొండ కార్యాలయంలో శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ ఎక్స్‌ప్రెస్ విద్యుత్ లైన్‌తో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అధికారులకు విన్నవించినట్లు పేర్కొన్నారు. ఇళ్ల పక్క నుంచే విద్యుత్ లైన్ వేయవద్దని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. పనులు వెంటనే నిలిపివేయాలని సీఎండీ ఆఫీస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కమర్షియల్ విద్యుత్ లైను ఊరు బయట నుంచి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గంగాధర, సెప్టెంబరు 23: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్వాధీనం చేసుకుని బాధితుడికి అందించినట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గంగాధర గ్రామానికి చెందిన మల్యాల రాజేందర్ తన వీవో 23 మొబైల్ ఈనెల 18 పోగొ ట్టుకున్నాడు. విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌ను స్వాధీనం చేసుకుని సోమవారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఐటీయూ సంఘర్షణ యాత్ర

వీణవంక, సెప్టెంబర్ 23: రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియూ అధ్వర్యంలో సంఘర్షణ యాత్ర చేపట్టారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భారతీయ న్యాయ సంహిత చట్టం 106 రద్దు చేయాలన్నారు. జీవన భృతి 4500 కల్పించాలని డీజిల్,పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. నాయకులు షణ్ణం,చెలికాని శ్రీనివాస్,పిల్లి రవి యాదవ్ పాల్గొన్నారు.

హోరాహోరీగా సాఫ్ట్‌బాల్ పోటీలు



కప్‌ను అందుకుంటున్న విజేత మెదక్ బాలుర జట్టు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 23 : రాజ మూడు రోజులపాటు నిర్వహించిన 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలబాలికల సాఫ్ట్ బాల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. టోర్నీలో మెదక్(బాలుర), నిజామాబాద్ (బాలికల)జట్లు విజయం సాధించాయి. సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సెమీ ఫైనల్స్, ఫైనల్స్ 'నువ్వానేనా' అన్నట్లుగా జట్లు పోటీపడ్డాయి. ఫైనల్స్‌లో మెదక్, నిజా మాబాద్ బాలుర జట్లు తలపడగా మెదక్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ బాలికల జట్లు తలపడగా నిజామాబాద్ జట్టు గెలిచాయి. శనివారం సాఫ్ట్‌బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానం, బతుకమ్మ ఘాట్ సమీపంలోని మైదానంలో టోర్నీ ప్రారంభించారు. రాష్ట్రంలోని 19 జిల్లాల నుంచి 19 బాలికలు, 19 బాలుర జట్లు తలపడ్డాయి. విజేతలకు డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్, కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటల్లో రాణించాలన్నారు. సాఫ్ట్ బాల్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు శోభన్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు అంజయ్య ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి అర్చన, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్రనాయకుడు లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్‌నకు యత్నం

చందుర్తి, సెప్టెంబరు 23 : చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి శివారులో 13ఏళ్ల బాలికను సోమవారం యువకుడు కిడ్నాప్ చేసేందుకు యత్రించాడు. బాలిక కుటుంబ సభ్యుల రాకతో సదరు యువకుడు మరో యువకుడితో కలిసి కారులో పరారయ్యాడు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. కొడిమ్యాల మండలంలోని బొల్లెం చెరువు గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లిలో కూలీ పని చేస్తు న్నాడు. ఈ క్రమంలో తనను పెళ్లి చేసుకోవాలని తిమ్మాపూర్‌కు చెందిన బాలికను ఏడాదిగా వేధి స్తున్నాడు. సోమవారం ఉదయం బాలిక పాఠశాలకు వెళ్తుండగా ఆశిరెడ్డిపల్లి శివారులో మరో యువకుడితో కారులో వచ్చిన సతీష్ బాలికను పెళ్లి చేసుకోవాలని, లేకపోతే చంపేస్తానంటూ కొట్టి, బెదిరించాడు. కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. బాలిక ఒక్కసారిగా కేకలు వేయడంతో అటువైపు వచ్చిన ఓ యువకుడు గమనించి బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోగా యువకుడు కారులో పరారయ్యాడు. ఈ సంఘటనపై బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై బాబు తెలిపారు.

పంట పొలాలపై కోతుల దాడులు

- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు
- జనాలపై పెరుగుతున్న దాడులు
- బెంబేలెత్తుతున్న ప్రజలు



కమ్మరిపేటలో కోతుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంట

భీమారం, సెప్టెంబరు 23 : భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ఆయా పంట పొలాలపై కోతులు దాడులు పెరుగుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటల్లో కోతులు దాడి చేయడంతో రైతులు నష్టాలపాలవుతున్నారు. కొందరు రైతులు కోతుల బెడద కారణంగా చిరుధాన్యాలు, కూరగాయలు పండించడం మానివేస్తున్నారు. భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కమ్మరిపేట, వెంకట్రావుపేట, రాగోజీపేట, దేశాయిపేట, గోవిందాం, పసునూరు, మన్నెగూడెం గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని సైతం వరి గింజలు వలుచుకొని తినడంతో రైతులు అధికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో కోతుల బెడద కారణంగా అన్నదాతలు చిరుధాన్యాలు, కూరగాయలు పండించడానికి కష్టాలు పడుతున్నారు. గత్యంతరంలేక వరిధాన్యం పండిస్తున్నారు.

జనాలపై పెరుగుతున్న దాడులు

గ్రామాల్లోని ఇళ్లల్లోకి కోతులు చొరబడి తినుబండారాలు, వివిధ వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. అడ్డు వచ్చిన జనాలపై తిరగబడి దాడి చేస్తూ గాయాల పాలు చేస్తున్నాయి. అలాగే ఇళ్ల పైకప్పు పెంకులను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు. కిరాణ దుకాణ యాజమానులు దుకాణం ముందు గ్రిల్స్, రక్షణ వలయాలను ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒంటరిగా ఉన్న వృద్ధులు, చిన్నారులపై దాడిచేసి గాయపరిచిన సంఘటనలు అనేకం.

కోతుల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రతి రోజు రైతులు తమ పంట పొలాలను కాపాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తమ పొలాలను కాపాడుకోవడానికి విడతలవారీగా కాపలా కాస్తున్నారు. కొందరు రైతులు కుక్కలను వేలాది రూపాయలు వెచ్చించి తమ పంట పొలాల వద్ద కాపలాగా ఉంచుతున్నారు. మరికొందరు వానరాలను తరిమేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో వందల ఎకరాల్లో జామ, మామిడి మొక్కలు ఉండేవి. కోతుల బెడద కారణంగా ఇవి ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయాయి. కోతుల నుంచి మమ్మల్ని కాపాడాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

చేనులో కాపలా కాస్తున్నాం..



మేము నలుగురం. మా మొక్కజొన్న చేనులో ఉదయం నుంచి సాయంత్రం వరకు కాపలా కాస్తున్నాం. ఎవరైనా భోజనం చేయడానికి ఇంటికి వెళ్తే కోతులు చొరబడి నష్టం కలుగజేస్తున్నాయి. ప్రభుత్వం మాకు సోలార్ ఫెన్సింగ్ ఇప్పిస్తే ముందు పంటలు వేస్తాం. లేదంటే వేయలేం.

- చెట్లపల్లి లింగారెడ్డి, రైతు

కోతుల బెడదతో మొక్కజొన్న వేయడం లేదు..



గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో మూడేళ్ల నుంచి మొక్క జొన్న పంట వేయడం లేదు. మూడు సంవత్సరాల క్రితం మొక్కజొన్న పంట వేస్తే ఒక్క సంచి కంకి కూడా ఇంటికి తీసుకుపోలేదు. ప్రభుత్వం కోతుల నుంచి రక్షణ కల్పించినట్లయితే మళ్లీ మొక్కజొన్న పంట వేస్తాను.

- చింతలపల్లి వెంకట రెడ్డి, రైతు, భీమారం

క్రైం కార్నర్

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 23 : మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిన కేసులో ఒకరికి ఎనిమిది రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల కోర్టు న్యాయమూర్తి కరుణాకర్ సోమవారం తీర్పు వెలువరించారు. పాత గూడూరు గ్రామానికి చెందిన కొరవేని పెద్దిరాజు అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడుపుతూ జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రామచంద్రంకు పట్టుబడ్డారు. ట్రాఫిక్ ఎస్సై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఎనిమిది రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని కోరారు.

విద్యుత్ మోటార్ల చోరీ

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 23 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో ఉన్న లింగంపేటలో వరుసగా విద్యుత్ మోటార్లు చోరీకి గురి కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వరుసగా మూడు రోజులుగా ద్యాగల లక్ష్మీరాజం, ఎడమల సహదేవ్, బుయ్య కిషన్‌లకు చెందిన విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితులు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

వీణవంకలో దొంగల హల్‌చల్

● రెండు దుకాణాల్లో చోరీ



ఐరన్ షాపులో ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు

వీణవంక సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఎలక్ట్రికల్ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ షాప్‌తో పాటు నల్ల పోచమ్మ షాప్‌లో దొంగలు హల్‌చల్ చేశారు. షట్టర్స్ పగులగొట్టి రెండు షాపుల్లో చొరబడిన దొంగలు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ఐరన్ షాపులో దాదాపు 14వేల రూపాయల నగదు చోరీ చేసి షాప్‌లోని పలు సామాన్లు ధ్వంసం చేశారు. నల్ల పోచమ్మ వైన్‌షాప్‌లో 35 వేల విలువైన మద్యం బాటిళ్ల చోరీ చేశారు. సీసీ కెమెరాలు ధ్వంసం చేసి హార్డ్‌డిస్క్‌లు ఎత్తుకెళ్లారు. వైన్స్ షాప్ యజమాని దాసం రఘుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తోట తిరుపతి తెలిపారు.

అడవి జంతువుల దాడిలో వరి పంట ధ్వంసం



అడవి పందుల దాడిలో ధ్వంసమైన వరి పంట

కోనరావుపేట, సెప్టెంబరు 23 : కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ శివారులో అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన మారుపాక లింగయ్య అనే రైతుకు చెందిన రెండు ఎకరాల వరి పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. కోతకు వచ్చే సమయంలో పంటను ధ్వంసం చేశాయని బాధిత రైతు తెలిపాడు. అటవీశాఖ అధికారులు స్పందించి పరిహారం ఇప్పించాలని కోరాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 23 : కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బొమ్మకల్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన జేరిపోతుల అంజనేయులు(45) మృతి చెందాడని కరీంనగర్‌రూరల్ పోలీసులు తెలిపారు. అంజనేయులు దుర్శేడ్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుకవైపు నుంచి ఒక కారు అతివేగంగా ఢీకొనగా తల, ఇతరచోట్ల తీవ్ర గాయాలయ్యాయని, స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కారు డ్రైవర్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా మృతుడి కళ్లను సోమవారం కుటుంబ సభ్యులు దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది ఆంజనేయులు నేత్రాలను సేకరించి ఆసుపత్రికి తరలించారు.

కోరుట్లలో..

కోరుట్ల, సెప్టెంబరు 23 : పట్టణంలోని జీఎస్ గార్డెన్ సమీపంలోని జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎసీకోని గుట్ట ప్రాంతానికి చెందిన పెంట మక్కయ్య (47) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మక్కయ్య ఎసీకోని గుట్ట ప్రాంతం నుంచి కోరుట్లకు టీవీఎస్ ఎక్సెల్ (ఏపీ 15 ఎక్స్ 2518) నంబర్‌గల ద్విచక్ర వాహనంపై వస్తుండగా జీఎస్ గార్డెన్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు పట్టణంలోని ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. మార్గ మధ్యలో మక్కయ్య మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పెర్కొన్నాడు.

భవన నిర్మాణ కార్మికుడి..

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 23 : మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన బోమ్మ రవి(46) అను భవన నిర్మాణ కార్మికుడు సోమవారం మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రవి భవన నిర్మాణ కార్మికుడిగా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 18న మెట్‌పల్లి పట్టణంలో పనులు ముగిసించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మెట్ల చిట్టాపూర్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కుక్కను ఢీకొని కింద పడ్డాడు. దీంతో రవి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు తెలపడంతో మెట్‌పల్లి ఆసపత్రికి తరలించారు. మెరుగైన వైద్యంకోసం నిజామాబాద్‌కు తరలించి చికిత్స అందించినా ఫలితం లేక పోవడంతో ఇంటికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో సోమవారం ఇంటికి తీసుకొస్తున్న క్రమంలో మార్గ మధ్యలోనే మృతి చెందాడు. రవి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద

జగిత్యాల, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి సోమవారం వరద నీరు రావడం కొనసాగింది. ఎస్సారెస్పీలోకి 14,170 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 14,170 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

30లోగా బీఎస్సీ ఆనర్స్ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, సెప్టెంబరు 23: ఎస్‌యూ పరిధిలోని బీఎస్సీ ఆనర్స్ (డిజైన్ టెక్నాలజీ) నాలుగో సెమిస్టర్ విద్యార్థులు సెప్టెంబర్ 30వ తేదీలోగా పరీక్ష రుసుం చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో అక్టోబర్ నాలు గో తేదీ వరకు చెల్లించాలన్నారు. పరీక్షలు అక్టోబర్‌లో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ .. యువకుడి మృతి

ధర్మారం, సెప్టెంబరు 23 : మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన కూనారపు లక్ష్మణ్(36) అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని సంవత్సరాల నుంచి లక్ష్మణ్ మద్యానికి బానిస అయ్యాడు. ఈక్రమంలో తాగిన మత్తులో ఈనెల 19న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. చికిత్సపొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడు లక్ష్మణ్ భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

● కాగా కూనారపు లక్ష్మణ్ గడ్డి మందు తాగడం వల్లనే మృతి చెందాడని అతడి కుటుంబ సభ్యులు పురుగుల మందు దుకాణం ఎదుట మృతదేహంతో ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను అడ్డుకుని విరమింపజేశారు.

చెట్టుకు ఢీకొన్న బైక్..

సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 : ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టగా ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన శ్యామల రాజు, స్వరూప దంపతులు జీవనోపాది కోసం పెద్దపల్లి వచ్చి స్థిరపడ్డారు. ఆదివారం వెదిరలో కుల సంఘం సమావేశం కోసం రాజు (30) తన ద్విచక్ర వాహనంపై వెదిర వెళ్లి అదే రోజు రాత్రి తిరిగి పెద్దపల్లి వస్తున్నాడు. మార్గమధ్యలో సుల్తానాబాద్ బస్టాండ్ మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడు రాజు భార్య స్వరూప సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రావణ్ తెలిపారు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 23 :కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఒకరు పెట్రోల్ ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలోని చింతకుంటవాడలో సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని చింతకుంట వాడకు చెందిన బొల్లారపు శివ ప్రసాద్ అనే వ్యక్తికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్ని రోజులుగా దంపతుల మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన శివ ప్రసాద్ సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 23 : అనారోగ్యంతో బాధపడుతూ మునిగాల శ్రీనివాస్(50) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి నట్లు ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. కొంతకాలంగా ఒళ్లునొప్పులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న సిక్‌వాడిలో నివాసం ఉంటున్న ముని గాల శ్రీనివాస్ ఆదివారం అర్ధరాత్రి ఇంటిలో పురుగుల మందుతాగాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్ట్

● 200 గ్రాముల గంజాయి స్వాధీనం ● వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమామహేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు23 : దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురు దొంగలను ఇబ్రహీంపట్నం పోలీసులు 48 గంటలలో పట్టుకుని జైలుకు పంపారు. దొంగతనాలకు అలవాటు పడి దారి దోపిడీతో పాటు గంజాయి అమ్ముతున్న యువకులను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న రాత్రి కమ్మర్‌పల్లి మండలంలో ఉప్లూర్ గ్రామానికి చెందిన సుధాగోని గంగాధర్‌గౌడ్ తన వ్యానులో ఆర్మూర్ నుంచి మెట్‌పల్లి వైపు వెళ్తుండగా బండలింగాపూర్ క్రాస్ రోడ్డువద్ద మూత్ర విసర్జన చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు గంగాధర్‌గౌడ్ వద్దకు వచ్చి దాడి చేసి తన వద్ద ఉన్న 5 వేల రూపాయలతో పాటు సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో సోమవారం ఇ బ్రహీంపట్నం క్రాస్ రోడ్డు వద్ద అనుమానస్పదంగా బైక్‌పై వస్తున్న ముగ్గురిని ఆపి విచారించగా చోరీకి పాల్పడినట్లు తెలిపారు. అలాగే బైక్‌లో తరలిస్తున్న 200 గ్రాములు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వారిలో మేడిపల్లి గ్రామానికి చెందిన ఏనుగు వంశీ, మెట్‌పల్లి మఠం వాడకు చెందిన బైండ్ల వేణు, బండలింపూర్ గ్రామానికి చెందిన కైర వేంకటేష్‌లను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి బైకు, డబ్బు, సెల్‌ఫోన్, గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసి రి మాండ్‌కు తరలించినట్లు తెలిపారు.. నిందితులను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యహరించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ అనిల్ కుమార్, కిరణ్ కుమార్‌లను సిబ్బంది గంగాధర్, చైతన్యలను మెట్‌పల్లి డీఎస్పీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు

జనావాసాల్లోకి కొండచిలువ



బకెట్‌లో ఉన్న కొండచిలువ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 23 : ఎల్లారెడ్డిపేట మండలం పదిర శివారులోని జనావాసాల్లోకి ఆదివారం రాత్రి కొండ చిలువ రావడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. భారీ కొండచిలువను చూసి కేకలు వేస్తూ పరుగులు పెట్టారు. ఓ యువకుడు 100 నంబర్‌కు డయల్ చేసి విషయాన్ని చెప్పాడు. పోలీసులు, అటవీ శాఖ అధికారులు పాములు పట్టే వ్యక్తిని పిలిపించారు. సుమారు 2.30 గంటలపాటు శ్రమించి బకెట్ సహాయంతో కొండచిలువను పట్టుకున్నారు. అనంతరం హరిదాస్‌నగర్ శివారులోని అటవీ ప్రాంతంలో కొండచిలువను వదిలి పెట్టినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

భూవివాదాల్లో ఎస్‌ఐపై సీపీకి ఫిర్యాదు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 23 : భూ వివాదాల్లో తలదూర్చి డబ్బులు తీసుకుని పంచాయితీలు చేసేవాడని ఒక ఎస్‌ఐపై సోమవారం పోలీస్ కమిషనర్‌కు సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన భూ బాధితులు ఫిర్యాదు చేశారు. సైదాపూర్ మండల ఎస్‌ఐగా పనిచేసిన సమయంలో భూ దందాలపై డబ్బులు ఎక్కువ ఇచ్చిన వారికి మద్దతుగా ఉంటూ, నిజమైన భూయజమానులకు అన్యాయం చేశాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఐపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటికి వచ్చి ఎస్‌ఐ బెదిరించినట్లు సీసీ కెమెరా ఆధారాలను కూడా సీపీకి అందజేశామని బాధితులు తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 23: కరీంనగర్ శివారులోని మానేరు జలాశయంలో దూకి వివాహిత ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సంధ్య అనే మహిళ మానేరు జలాశయంలో టూరిస్ట్ బోట్‌లో టికెట్ తీసుకుని బోట్ రైడింగ్‌కు వెళ్లింది. బోట్ కొద్దిదూరం వరకు వెళ్లగానే వివాహిత ఒక్కసారిగా నీటిలోకి దూకింది. గమనించిన బోట్ డ్రైవర్, తోటి ప్రయాణికులు వెంటనే మహిళను రక్షించారు. అనంతరం లేక్ పోలీసులకు సమాచారం అందించారు. సదరు మహిళను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఏటీఎం దొంగల అరెస్టు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 23: ఏటీఎం మిషన్‌లో నగదు బయటకు వచ్చే చోట స్టీల్ ప్లేట్ లను అమర్చి ఖాతాదారులకు డబ్బులు కనిపించకుండా చేసి కొద్దిసేపటి తర్వాత ఆ డబ్బులను తీసుకుని మోసాలకు పాల్పడు తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముఠాకు చెందిన ఇద్దరు నింది తులను కరీంనగర్ ఒకటో టౌన్ సీఐ బిల్ల కోటేశ్వర్ ఆధ్వ ర్యంలో పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రోహిత్ పాల్, సత్యవీర్ సింగ్ అనే ఇద్దరు నేరస్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. హుజూరా బాద్‌కు చెందిన పేరుమల్ల భిక్షపతి ఆదివారం సాయంత్రం కరీంనగర్‌లోని తారక్ హోటల్ ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో 10 వేల రూపాయలు డ్రా చేసేందుకు తన ఏటీఎం కార్డును పెట్టి పిన్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత డబ్బులు రాకపోయేసరికి అతను వెళ్ళిపోయాడు. అప్పటికే ఇద్దరు వ్యక్తులు ఏటీఎంలో అనుమానాస్పదంగా కనిపించారు. ఆ తరువాత కొద్దిసేపటికి 10వేలు డ్రా అయినట్లుగా భిక్షపతికి మెస్సేజ్ వచ్చింది. అనుమానంతో బాధితుడు ఒకటో టౌన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే భిక్షపతి ఏటీఎంలోకి వెళ్లక ముందు నుంచే నిందితులు ఏటీఎంలో అడ్డావేసి డబ్బులు వచ్చే మార్గంలో స్టీల్ క్లిప్‌ను అమర్చారు. కాని భిక్షపతికి ఆ డబ్బులు బయటకు కనిపించకపోవటంతో అతను కార్డు తీసుకుని వెళ్లిపోయాడు. అక్కడే తచ్చాడుతున్న ఇద్దరు నేరస్థులు భిక్షపతి బయటకు వెళ్లిన తరువాత స్టీల్‌క్లిప్ సహాయంతో పదివేల రూపాయలను తీసుకొని పారిపోయారు. ఏటీఎంలో సీసీ కెమెరాల ఫుటేజీలు, ఇతర ఆధారాలతో నిందితులను పోలీసులు పట్టుకుని కటకటాల్లోకి పంపించారు.



దొంగలు ఉపయోగించిన క్లిప్‌లు

వివాహిత అనుమానాస్పద మృతి

● నాడు తండ్రి, నేడు తల్లి మృతి ● అనాథలైన చిన్నారులు

మానకొండూర్, సెప్టెంబరు 23 : అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత వ్యవసాయబావిలో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మానకొండూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ కర్రె స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ గ్రామానికి చెందిన కొండ్ర పవన్ కల్యాణ్ ఇదే గ్రామానికి చెందిన ప్రహర్ష ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె ఆద్యశ్రీ, కుమారుడు అయాన్స్‌లు జన్మించారు. కూలీ పని చేసుకుంటూ పిల్లలను పోషించుకున్నారు. పది నెలల క్రితం పవన్ కల్యాణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రహర్ష కరీంనగర్‌లోని ఓ షోరూంలో ఉద్యోగం చేస్తూ కుమారుడు, కుమార్తెను స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి, నర్సరీ చదివిస్తోంది. సోమవారం ఉదయం పిల్లలను తయారు చేసి పాఠశాలకు పంపిన ప్రహర్ష బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మామ లక్ష్మయ్య వెళ్లి చూడగా ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. ప్రహర్ష బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిందన్న సమాచారంతో గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకొని విలపించారు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరకుకొని బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీయించారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలను చూసి గ్రామస్థులు బోరున విలపించారు. మృతురాలి సోదరి ప్రసన్న ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. షోరూంలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఏమైనా జరిగిందా లేదా మృతికి కారణాలపై అనుమానాస్పద స్థితిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ స్వామి తెలిపారు. నాడు తండ్రి నేడు తల్లి మృతిచెందడంతో అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలను చూసి బంధువులు, గ్రామస్థులు తీవ్రంగా విలపించారు.



ప్రహర్ష (ఫైల్)



అనాథలైన చిన్నారులు

సమ్మిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 23 : జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్లో తుమ్మేటి సమ్మిరెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ దివంగత నేత ఎమ్మెస్సార్ మనువడు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌లతో కలిసి మంత్రి హాజరయ్యారు. సమ్మిరెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, నాయకులు నివాళులు అర్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఈ ప్రాంత రైతాంగం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి తుమ్మేటి అని కొనియాడారు. ఎమ్మెస్సార్ శిష్యుడిగా కాంగ్రెస్‌లో కొనసాగారని, అలాంటి వ్యక్తి ఆకస్మికంగా మరణించడం కాంగ్రెస్‌కు తీరని లోటు అన్నారు. అనంతరం మారుతినగర్‌లోని పిడుగు గట్టయ్య నివాసానికి వెళ్లారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, నాయకులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో

పోషణ మాసం కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి

గొల్లపల్లి, సెప్టెంబరు 23: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మల్యాల ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. మల్యాల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్యాల సీడీపీవో వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, తల్లులు పౌష్టికాహారంలో భాగంగా ఆకు కూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెల బరువులు, ఎత్తులు తూయించాలని, దాని ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో లభించే బాలామృతం రోజు తినిపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడేళ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహ్మద్ జమీర్, ఎంపీడీవో రాంరెడ్డి, మండల వైద్యాధికారి నరేష్, హెల్త్ సూపర్‌వైజర్ శారద, ఏపీఎం త్రివేణి, గొల్లపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ జానకి, ఇబ్రహీంనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతి, మల్యాల ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్‌వైజర్‌లు సుధారాణి, ఉమాశారద, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండలంలోని నమిళికొండ గ్రామంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులకు అంగన్‌వాడీ టీచరు సీమంతం నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాలసిన పోషకాహారం గురించి అంగన్వాడీ టీచర్ సీహెచ్. కల్పన గర్భిణీలకు వివరించారు. ఆయా పద్మ, తల్లులు పాల్గొన్నారు.

కథలాపూర్ : ఆకు కూరలు, గుడ్లు, పండ్లు వంటి పోషక విలువలు ఉన్న ఆహారం అందిస్తేనే చిన్నారుల్లో ఎదుగుదల ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షైమదీబేగం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దుంపెట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి పోషకాహార నియమాలను వివరించారు. పోషణ, విద్యా సేవలు అందించే అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునిత, నాగమణి, ఆశా కార్యకర్త స్వప్న ఉన్నారు.

సారంగాపూర్: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణమాసం వారోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని నాయకపుగూడెం గ్రామ పంచాయతీలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో గంగాధర్, ఏపీఎం రాజయ్య, పాల్గొన్నారు. సూపర్ వైజర్‌లు లత, శైలజ గర్భిణులకు, తల్లులకు కిశోర బాలికలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జగిత్యాలరూరల్ : రక్తహీనతను నివారించడానికే రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, లక్ష్మీపూర్, పొలాస, గుల్లపేట, గ్రామాల్లో సోమవారం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాస కార్యక్రమంలో భాగంగా పోషణమాసప్రదర్శన ఏర్పాటు చేశారు. సూపర్‌వైజర్ రాజశ్రీ పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో లీడ్‌బ్యాంక్ మేనేజర్ రాంకుమార్, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

అడవులను పరిశీలించిన ఎఫ్ఆర్‌వో

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కథలాపూర్, సెప్టెంబరు 23 : మండలంలోని ఇప్పపల్లి - పోతారం అడవుల్లో యదేచ్ఛగా అడవులను నరికివేస్తున్న వైనంపై ఈ నెల 22న 'సరిహద్దు వివాదం.. ఎటూ తేల్చని రెవెన్యూ, అటవీ శాఖలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనంకు అధికారులు స్పందించారు. మెట్‌పల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మారావు, తహసీల్దార్ వినోద్, ఎస్సై నవీన్ కలిసి ధ్వంసమైన అడవులను పరిశీలించారు. నాలుగు జేసీబీలు, ఆరు ట్రాక్టర్లు భూమి చదునుకు వినియోగించారని అధికారులు పలువురి నుంచి సమాచారం సేకరించారు. ఒక్క రోజు రాత్రి సుమారు పది ఎకరాల మేర అడవిని నరికివేసినట్టు గుర్తించారు. ఇబ్బడిముబ్బడిగా అడవిని ధ్వంసం చేయడాన్ని చూసి నివ్వెరపోయారు. చెట్లు నరికివేసి చదును చేసిన భూమి పూర్తిగా అటవీ శాఖకు చెందిందని నిర్ధారణకు వచ్చారు. వాహనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించి పోలీసులకు అందించనున్నట్టు ఫారెస్ట్ సెక్షన్ అధికారి తీగల మల్లేశంగౌడ్ తెలిపారు. కాగా మంగళవారం సంఘటనా స్థలంకు జిల్లా ఫారెస్ట్ అధికారితో పాటు చీఫ్ కన్జర్వేటర్ రానున్నట్టు తెలిసింది.

సౌత్ జోన్ బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 23: తమిళనాడులోని చెంగలపట్టులో జరిగిన సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలలో జగిత్యాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు జరిగిన బాక్సింగ్ పోటీల్లో జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామశివారులోగల ప్రజ్ఞ గ్లోబల్ సీబీఎస్సీ స్కూల్ విద్యార్థులు హేమహాసిని అనే విద్యార్థినికి సిల్వర్ మెడల్ రాగా జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా ఎనిమిదో తరగతికి చెందిన దుగ్యాల రాఘవ్, తొమ్మిదో తరగతికి చెందిన సాకేత్, సాయిమణి, అమాన్‌లు బాక్సింగ్ పోటీల్లో ప్రతిభకనబరిచారు. వీరిని పాఠశాల చైర్మన్ అనిల్, ప్రిన్సిపల్ అనిల్ ఇన్‌చార్జి రాజశేఖర్, పీఈటీలు శ్రీకాంత్, మనోజ్, బాక్సింగ్ కోచ్ వంశీకృష్ణలు అభినందించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 23: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన ఎండీ మక్సూద్ అలీకి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు షకీల్, సుధాకర్, కత్రోజు గిరి, సుమన్‌రావు, మురళీ, ఏనుగుల రాజు ఉన్నారు.

- పట్టణంలోని 41వ వార్డు నాయకులు కొత్తకొండ తిరుపతి గౌడ్ ఇటీవలే కువైట్‌లో అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, పద్మావతి, పవన్, అంజయ్య గౌడ్, వార్డు నాయకులు తదితరులున్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 23 : చట్టాన్ని ఉల్లంఘించి అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు హెచ్చరించారు. మండలంలోని జగ్గసాగర్ గ్రామాభివృద్ధి కమిటీ, యువజన సంఘాలతో సోమవారం సమావేశం నిర్వహించి పలు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో బెల్టుషాపుల నిర్వహణ వాటి వేలం పాటల విషయంలో మూడు రోజుల నుంచి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో యువకులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

దీనిలో భాగంగా గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని యువకులు ప్రధాన కూడళ్లలో కరపత్రాలను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గ్రామస్థులతో సమావేశం నిర్వహించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 23 : మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి వైద్యుల సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రేకుర్తి వైద్యులు సుమార్ 150 మందికి నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు. 60 మందికి శస్త్రచికిత్స అవసరం ఉండంగా రేకుర్తి అసుపత్రికి తరలించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నగునూరి గంగాధర్‌గౌడ్, దీకొండ రాజనర్సయ్య గౌడ్, కోశాధికారి మాసుల అశోక్ కుమార్, నిమిసకవి నవీన్, కటుకం గణేష్, నాగ చంద్రప్రకాష్, విశాల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం

రాయికల్, సెప్టెంబరు 23: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని భూపతిపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం పీఏసీఎస్ పరిసర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, ప్రధాన కార్య దర్శులు తిప్పిరెడ్డి రాజశేఖర్, ఆకుల మహేష్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మీనారాయణ, బూత్ అధ్యక్షుడు మండల ప్రవీణ్, మంగ ళారపు రాము, అనుగంటి నాగరాజు, గంగారెడ్డి, కార్యకర్తలు సంకోజి మహేష్, కొమ్ముల వెంకట్ రెడ్డి, రమేష్, రాజేంద్ర ప్రసాద్, రవి, తిరుపతి, భూమేష్, రాజేందర్, చంద్రప్రకాశ్, నరేందర్, బంటి, తిరుపతి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 23 :పర్యావరణాన్ని కాపాడడమే మనందరి ప్రథమ విధి కావాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణబ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ తీశారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో టీజీబీ మేనేజర్ హరికృష్ణ, రీజనల్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ఐ దివ్యావాణి, ప్రత్యేకాధికారి రవిబాబు, ఏపీఎంగంగాధర్, ఎఫ్ ఎల్‌సీ మధుసూధన్, సెక్రటరీ రాజేష్, టీచర్ సరోజిని, సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తవ్వ, లావణ్య, వీఓఏలు రాజ్యలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, సునీత పాల్గొన్నారు.

సుడిదోమ నివారణకు రైతులు చర్యలు చేపట్టాలి

మండల వ్యవసాయ అధికారి నాగమణి

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 23 : సుడిదోమ నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారిణి నాగమణి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని మాదాపూర్ గ్రామంలోని రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. వాతావరణ పరిస్థితుతలలో వరికి వచ్చే వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షెమీనా, నరేష్, శ్రీహరి, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

కథలాపూర్ : ప్రస్తుత సీజన్‌లో వరిపై బాక్టీరియా చేరి ఆకు ఎండు తెగులు, సుడిదోమ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉన్నందు వల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారిణి యోగిత సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఆకు ఎండు తెగులు నివారణకు లీటర్ నీటిలో 0.2 గ్రాముల ప్లాంటామైసిన్ అనే ద్రావణం కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా సుడి దోమ నివారణకు పొలంలో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి 1.5 గ్రాముల ఎసిఫేట్ అనే ద్రావణం లీటర్‌లో కలిపి స్ప్రే చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏఈవోలు శేఖర్, సుష్మ, హరీశ్, మౌనిక, సంధ్య, రైతులు ఉన్నారు.

మల్లాపూర్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో వరి పొలాలను కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉన్నందున దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో లావణ్య రైతులకు సూచించారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో గల వివిధ పంటలకు ఏఈవోలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. సుడి దోమ నివారణకు ఏపీసెట్‌ను లేదా డైనోటి ఫ్యూరాన్ మందును కాండం తడిచే విధంగా పిచికారి చేయాలని ఏవో లావణ్య సూచించారు.



రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధ్యాయ సర్దుబాటు జీవోపై పునరాలోచించాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 23: ఉపాధ్యాయ సర్దుబాటు జీవోపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం, వర్షకొండలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరైంది కాదన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున సిబ్బందిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, శివకృష్ణ, తిరుపతి పాల్గొన్నారు.

మూలన పడ్డ బతుకమ్మ చీరలు

మల్లాపూర్, సెప్టెంబరు, 23 : కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ కానుకగా అప్పట్లో చీరలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది వచ్చిన ఎన్నికల కోడ్ నేపథ్యంలో పంపిణీకి నోచుకోకుండా మిగిలిన బతుకమ్మ చీరలు మం డలంలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో అలాగే ఓ మూలన పడి ఉన్నాయి. అటు మహిళలకు చేరకుండా తిరిగి ఏజెన్సీకి వెళ్లకుండా అలాగానే ఉండిపోవడంతో సొమ్ము వృధా అవుతుంది. అని పలువురు పేర్కొంటున్నారు.

ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో



పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డా.శ్రీనివాస్

మల్యాల, సెప్టెంబరు 23: మల్యాలలోని ప్రాథమిక ఆసుపత్రిని సోమ వారం డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎన్.శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామాల్లో జ్వరాలు అధికంగా ఉన్నందున వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. అనంతరం రికార్డులను, ఫార్మసీని పరిశీలించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంట ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో కోరుట్ల ముందుండాలి

మున్సిపల్ కమిషనర్ తిరుపతి

కోరుట్ల, సెప్టెంబరు 23 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో కోరుట్ల పట్టణం ముందువరసలో ఉంచాలని మున్సిపల్ కమీషనర్ తిరుపతి అన్నారు. సోమవారం సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీయర్ గోనెల మహేష్‌లు ఆటో యూనియన్ సభ్యులతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని కొత్త బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేసి ఆవరణలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించి ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడారు. తడి పోడి చెత్త వేరు చేసే విధనంపై వారి కి అవగాహన కల్పించి అంటు వ్యాధుల నివారణకు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఆటోయూనియ న్ సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని వేంపేట స్వచ్ఛత గ్రామంగా తీర్చిది ద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి అశోక్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వేంపేట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి పొడి చెత్త, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ భూమాచారి, ఆశావర్కర్లు పద్మ, లక్ష్మి, దీప, సంజీవ, మహిళలు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

విద్యా వలంటీర్ల నియామకం చేపట్టాలి

టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్

ధర్మపురి, సెప్టెంబరు 23: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ జరిగే వరకు విద్యా ప్రమాణాలను పెంపొందించడం కోసం అవసరమైన విద్యా వలంటీర్లను నియమించాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషనైలేజేషన్ ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని వెలువడిన ఉత్తర్వుల కారణంగా ప్రస్తుతం అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత అవగతమవుతుందని తెలిపారు. ఇలాంటి ఉత్తర్వుల వల్ల పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల సర్దుబాటు జరగడం సాధ్యపడదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి తన అనుభవం మేరకు ఏకోపాధ్యాయ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో ఉండకూడదన్న సంకల్పాన్ని నేరేవేర్చే విధంగా విద్యా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దసరా నాటికి ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లందరికి డీఏలు మంజూరు చేయాలని కోరారు. పీఆర్‌సీ వెనువెంటనే అములు చేయుట కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ పునరుద్దరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమయ్య, మండల శాఖ అధ్యక్షులు బండారి సతీష్, కాసర్ల వెంకటరమణ, మెరుగు రమేష్, బెజ్జంకి నితిన్, సీహెచ్ ఈశ్వరుడు, శ్రీగాధ కనుకయ్య, దేవకి వెంకట రమణ, నరెడ్ల భూమారెడ్డి పాల్గొన్నారు.

సంఘ అభివృద్ధికి ప్రత్యేక కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు

కోరుట్ల, సెప్టెంబరు 23: పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంతో పాటు సంఘ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం పట్టణం లోని పద్మశాలి కార్యవర్గ పరిచయ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు పాల్గొన్ని ఎంపికైన సంక్షేమ సంఘ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ అభివృద్ధికి ప్రభుత్వ నుంచి నిధులు కేటాయించాలని యువజన సంఘ అధ్యక్షుడు జక్కుల ప్రవీన్, పట్టణ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్‌లు జువ్వాడికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సంగరావు మాట్లాడా రు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహా ఏర్పాటు పరిశీలన... పట్టణంలోని పశువైద్య కళాశాల వద్ద ఏర్పాటు చేస్తున్న విగ్రహా ఏర్పాట్లును కాంగ్రెస్ నియాజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ పాలక వర్గ అధ్వర్యంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహం ఏర్పాటు చేస్తుండగా పనులను నర్సింగరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి వార్డు కౌన్సిలర్ ఎంబేరీ నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ నాయకులు అన్నం అనిల్ కుమార్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న పద్మశాలి సంఘ నాయకులు

బూత్ కమిటీలతో సభ్యత్వ నమోదు ముమ్మరం

కథలాపూర్, సెప్టెంబరు 23: బూత్ కమిటీల సహకారంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం చేస్తున్నామని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని భూషణరావుపేటలో ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్య నారాయణ, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్, ప్రేమ్‌సాగర్, మహేశ్ ఉన్నారు.

ప్రభుత్వ విప్ పరామర్శ

మల్యాల, సెప్టెంబరు 23: మల్యాలకు చెందిన వంగల మహిత ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. విప్ వెంట మండల కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మ్యాక లక్ష్మన్, ఆగంతపు వంశీధర్, వెల్మ కృష్ణరెడ్డి, శనిగారపు తిరుపతి, రాజు ఉన్నారు

మేడిపల్లి : మండలంలోని పోరుమల్ల, కాచారం గ్రామాల్లో మృతి చెందిన వారి కుటంబాలను వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఏన్లు రమేష్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్యాల, సెప్టెంబరు 23: మండలంలోని గొర్రె గుండంలో గల ఆబాది భూమిలో గోడ నిర్మాణంపై గ్రామస్థులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో చాలా సార్లు అధికారులకు ఫిర్యాదు చేశామ ని, అయినా పట్టించుకోవడం లేదంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సింగిల్‌విండో డైరెక్టర్ గుర్రం శేఖర్‌గౌడ్ తెలిపారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీవోను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

చర్చనీయంశంగా ఏఎంసీ నియామకం

మల్లాపూర్, సెప్టెంబరు, 23 : మల్లాపూర్ మార్కెట్ కమిటీ నియామకం చర్చనీయంశంగా మారింది. ఓ వ్యక్తి లక్ష రూపాయలు వెచ్చించి డైరెక్టర్ పదవి కొన్నాడని, నాయకులు వాటిని అమ్ముకున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బహిరంగగానే విమర్శించిడం చర్చనీయంశంగా మారింది. సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు చెవిన పడడంతో ఆరోపణలు చేసిన సీనియర్ నాయకుడి తీరుపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు నిమిత్తం ఆలోచనలు జరుపుతున్నారని మల్లాపూర్ నాయకులు పేర్కొంటున్నారు.

పనులకు బిల్లులు ఇప్పించాలి

కలెక్టర్‌కు మహిళా సంఘ అధ్యక్షుల వినతి

కొడిమ్యాల, సెప్టెంబరు 23: అమ్మ ఆదర్శ పాఠశాలలో తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇప్పించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల అధ్యక్షులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. పాఠశాలల అభివృద్ధి తక్కువ నిధులు మంజూరు చేసినప్పటికీ నిబంధనల మేరకు తాము రెట్టింపు అభివృద్ధి చేశామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

కోరుట్ల, సెప్టెంబరు 23: పట్టణం పద్మశాలి సంక్షేమ సంఘం, యువజన సంఘ సభ్యులను సోమవారం విశ్వవయోవృద్ధుల సంక్షేమ సేవా సంఘ సభ్యులు సన్మానించారు. ఎంపికైన పద్మాశాలి సంఘ పట్టణ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, యువజన సంఘ అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్‌తో పాటు కార్యవర్గాన్ని విశ్వవ యోవృద్ధుల సంక్షేమ సేవ సంఘం సభ్యులు అభినందించి సన్మానించారు. సంక్షేమ సంఘ సభ్యులు గంగాధర్, శంకర్, లక్ష్మిపతి, సాంబయ్య పాల్గొన్నారు.

ఐఎంఏ అధ్యక్షుడితో నరేందర్‌రెడ్డి భేటీ

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 23: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.

26న ఉద్యోగమేళా

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 23: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 26న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ హెల్త్ కేర్, సర్వీస్, హోమ్‌కేర్‌లో 50 ఉద్యోగాలు ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ చేసిన అభ్యర్థులు అర్హులని, వీరు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. అలాగే ధ్రువంతు సొల్యూషన్ కరీంనగర్‌లో పని చేయడానికి టెలి ఎగ్జిక్యూటివ్స్ ఇంటర్మీడియట్ ఆపై చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యుత్ షాక్‌తో 4 గొర్రెలు మృతి

రాయికల్, సెప్టెంబరు 23: మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఎట్టం మల్లేష్ అనే గొర్రెల కాపరికి చెందిన 4 గొర్రెలు ఆదివారం సాయంత్రం విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుంది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన గణేష్

కోరుట్ల, సెప్టెంబరు 23 : కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సోమవారం కోరుట్ల బీజేపీ కౌన్సిలర్ పెండం గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక పార్టీ పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ వద్ద ఉన్న దుర్గా దేవి దేవాలయంలో జరుగుతున్న దసర నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.

సవాల్‌ను స్వీకరిస్తున్నాం

వెల్గటూర్, సెప్టెంబరు 23: కమీషన్లు లేనిది బీఆర్ఎస్ నాయకులు పని చేయరు అని జీవోను మీ ప్రభుత్వ హయాంలో ఇచ్చినా పదేళ్ల నుంచి నష్టపరిహారం ఎందుకు రాలేదు అని బీఆర్ఎస్ నాయకులను చేగ్యాం మాజీ ఎంపీటీసీ ప్రశ్నించారు. సవాల్‌ను స్వీకరిస్తున్నామని బహిరంగ చర్చకు తాము సిద్ధమని అన్నారు. సోమవారం వెల్గటూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో 18 కోట్ల రూపాయల జీవోను జారీ చేసినా పదేళ్ల పాటు చేగ్యాం గ్రామానికి నిధులు ఎందుకు విడుదల చేయలేదని, అసలు ముంపు గ్రామానికి రావాల్సిన 25 కోట్ల నష్టపరిహారాన్ని తగ్గించి 18 కోట్లకు ఎందుకు జీవోను విడుదల చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్ డ్డి, ఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, మెరుగు మురళి, నందయ్య పాల్గొన్నారు.